జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP   సంపుటి : 1   సంచిక: 47   మంగళవారం 8 జూలై 2025   పేజీలు : 8   వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## మహిళలకు 60 ఎమ్మెల్యే టికెట్లు

### ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం
### పిల్లల పేర్లతో తల్లులు మొక్కలు నాటాలి: రేవంత్
### అగ్రి వర్సిటీలో వనమహోత్సవం ప్రారంభం



హైదరాబాద్/రాజేంద్రనగర్, జూలై 7 (సందేశం టైమ్స్): వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ అమలు కాబోతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 60 మంది మహిళలకు టికెట్లు ఇవ్వడంతోపాటు వారిని గెలిపించే బాధ్యత కూడా తాను తీసుకుంటానని ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని, అన్నిరంగాల్లో వారిని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవానికి సీఎం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక్క ఏడాదిలోనే మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల మహిళలు కూడా మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారుచేసిన వస్తువులను మార్కెటింగ్ చేసే సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకిచ్చేలా మహిళలను ప్రోత్సహించి, ఆదాయం పెంచుకునేలా ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని చెప్పారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను కూడా మహిళలకే అప్పగించామన్నారు. భారత్ సమ్మిట్, మిస్‌వరల్డ్ కార్యక్రమాలకు హాజరైన ప్రతినిధులు ఇందిరా మహిళాశక్తి పేరుతో ఏర్పాటుచేసిన ప్రాంగణాన్ని చూసి తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారంటూ కితాబునిచ్చారని తెలిపారు. మీడియా ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

## భట్టితో ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల భేటీ

### ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు ప్రత్యామ్నాయాలపై చర్చ..
### కొత్తగా ఎస్బీఐ ఎడ్యుకేషన్ ఎపెక్స్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదన



హైదరాబాద్, జూలై 7 (సందేశం టైమ్స్) : గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సర్కారు ముందు ప్రైవేటు కాలేజీల యాజమా న్యాలు కొత్త ప్రతిపాదన ఉంచాయి. ప్రతి ఏటా దాదా పు రూ.2,500 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో.. కొత్తగా ఎస్బీఐ ఎడ్యుకేషన్ ఎపెక్స్ బ్యాంక్ ఏర్పాటు చేసి, దీని ద్వారా ఉన్నత విద్యాసంస్థల ఆర్థిక లావాదేవీలన్నీ నిర్వహిం చాలని కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు కోరారు. సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్కతో జరిగిన సమావేశంలో తె లంగాణ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఎన్. రమేశ్‌బాబు మాట్లాడుతూ ఆ బ్యాంకు నిధుల వడ్డీలతోనే చెల్లించవచ్చున్నారు. తమ ప్రతిపాదనపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని, సీఎస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారని ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు తెలిపాయి. ఆ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని వెల్లడించాయి.

## కాళేశ్వరం నివేదిక నెలాఖరులోగా!

హైదరాబాద్, (సందేశం టైమ్స్జూలై 7): కాళేశ్వరం బ్యారేజీల్లో తలెత్తిన సమస్యలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. సోమవారం జస్టిస్ పీసీ ఘోష్.. కమిషన్ కార్యాలయానికి వచ్చారు. ప్రభుత్వం అందించిన పత్రాలను ఆయన అధ్యయనం చేసినట్లు సమాచారం. కాగా, తమకు సాంకేతిక సహాయం అందించడం కోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ సిఫారసులతో.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో గ్రౌటింగ్ చేయడంపై కమిషన్ ఆగ్రహంతో ఉంది.

కమిషన్‌కు సహాయంగా వేసిన కమిటీతో సిఫారసులు తెప్పించుకొని గ్రౌటింగ్ చేయటం ఏమిటని ప్రశ్నిస్తూ.. ఈఎన్సీ అనిల్‌కుమార్‌కు నోటీసులు పంపించింది. ఆయన ఈ నెల 9 లేదా 10వ తేదీన కమిషన్ ముందు హాజరై వివరణ ఇచ్చే అవకాశం ఉంది. ఈ నెల 11వ తేదీన కోల్‌కతాకు తిరిగి వెళ్లనున్న జస్టిస్ పీసీ ఘోష్... ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌కు వచ్చి.. ప్రభుత్వానికి నివేదికను అందించనున్నట్లు సమాచారం. కమిషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా ఈ నెలాఖరుతో ముగియనుంది.

## స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు - ఆగ్రహం వ్యక్తం చేసిన కవిత



హైదరాబాద్ (సందేశం టైమ్స్జూలై 7): రాష్ట్రంలో కొందరు పోలీసుల పేరు చెప్పి స్వర్ణకారులను వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ఈ మేరకు కవిత నేడు వీడియో విడుదల చేశారు ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న స్వర్ణకారుల ఆత్మహత్యలు కలిచి వేస్తున్నాయన్నారు. విశ్వకర్మ వృత్తుల వారు యావత్ దేశానికే ఊపిరి పోస్తున్నవారికి కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఆయా వృత్తులకు ఆదరణ తగ్గిపోయిందన్నారు. .. క్రమేణ వృత్తి పని చేస్తున్న వారికి ఉపాధి లేకుండా పోతుందని వారి జీవనం నడవడమే ఇబ్బందికరంగా మారిందని వివరించారు. . మన దేశంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని,. నగలను ఎంతో పవిత్రగా చూస్తారని కవిత పేర్కొన్నారు.కేవలం స్వర్ణకారులే కాకుండా ఇతర కులాల వారు కూడా ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నారని గుర్తు చేశారు. మహిళగా మెట్టెలు, మంగళసూత్రాలు చేయించాలంటే స్వర్ణకారుడి దగ్గరికి వెళ్తామే తప్ప పెద్ద పెద్ద షాపులకు వెళ్లలేమని చెప్పారు.. భారతీయులు పవిత్రంగా భావించే బంగారు, వెండి ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉ న్నదని అభిప్రాయపడ్డారు.

## చెట్లతో మానవాళికి మనగడ : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఉట్నూర్, (సందేశం టైమ్స్) జూలై 7: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణంలోని కేబి కాంప్లెక్స్ లో గల టీడబ్ల్యు గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో ఉపాధ్యాయులతో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కకు నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాటిన మొక్కలను పరిరక్షించాలని, చెట్ల వల్ల మానవాళికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వన మహోత్సవం



కార్యక్రమంలో గ్రామ గ్రామాన చెట్లనాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు కూడ తమ ఇంటి ఆవరణలో చెట్లను నాటి పరిరక్షించుకోవాలన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను సవాల్ గా తీసుకుంటాం – టీ బిజెపి అధ్యక్షుడు

హైదరాబాద్ (సందేశం టైమ్స్)జూలై 7 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికను తమ పార్టీ ఒక సవాలుగా తీసుకుంటోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు చెప్పారు. బలమైన ప్రతిపక్షం బరిలో ఉంటే ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక వ్యాఖ్యలు చేశారు.రానున్న 25 రోజుల్లోనే బీజేపీ పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని రామచందర్‌రావు వెల్లడించారు. పార్టీలోని ముఖ్య నేతలతో చర్చించి, అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీలో ఎటువంటి వర్గాలు లేవని, అందరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐక్యంగా పనిచేస్తారని ఆయన వివరించారు.

# మేడికుంద గేటు వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ..



సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ( జూలై 7) సోమవారం రోజున వట్టిపల్లి మండల పరిధిలోని మేడికుంద గేటు ప్రధాన రహదారి వెంట ఎవేన్యూ ప్లాంటేషన్ మొక్కలు మండలాధ్యక్షులు ప్రతాప్ రమేష్ జ్యోషి చేతుల మీదుగా నాటడం జరిగింది. ప్రకృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుంది మరియు వాతావరణ సంరక్షణ, కాలుష్యనివారణ అనే కాన్సెప్ట్ తో పాల్గొన్న ఆత్మకమిటీ చైర్మన్ కచూర్ రావు , పత్రి విట్టల్, టి- శంకరప్ప, వినయ్ గౌడ్, దిగంబర్ రావు, వెంకట్ పాటిల్, శ్రీకాంత్ రెడ్డి, హబీబ్ ఉద్దిన్, కుతుబ్ సాబ్, ప్రవీణ్ గౌడ్, నాగన్న, సుధాకర్ పటేల్, పెద్దన్న , ఏ - బేతయ్య , విట్టల్ , ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మలింగాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ( జూలై 7) నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట్ (ఆ) మండలం గొట్టిముక్కలలో సోమవారం రోజు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు గొట్టుముక్కల లోని ఆత్మ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, మాజీ ఎంపిటిసి బోన్ల దత్తు కూతురు అమ్ము పుట్టినరోజు సందర్భంగా చిన్నారికి శుభాశీస్సులు అందించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, గొట్టి ముక్కుల మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, బూత్కూరి సుభాష్, చంద్రకాంత్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఖేడ్ ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ బృందం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6జులై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో

నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఎన్ఐ కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ వై.పండరి, రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ,జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా, జిల్లా చైర్మన్ బి అఖిల్, నాగల్గిద్ది మండల అధ్యక్షులు వినోద్ కూమార్,న్యాక్కల్ మండల అధ్యక్షులు నవీన్, ఖేడ్ సీనియర్ జర్నలిస్టు విఠల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బైండ్ల కృష్ణ మాట్లాడుతూ.స్థానిక ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి రెడ్డి తో పలు అంశాలపై నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతి గ్రామంలో బాల్యవివాహాలు పై, శాంతిభద్రతలపై, సైబర్ క్రైమ్ పై పోలీస్ నూతన చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# మొహర్రం పండుగ సందర్భంగా పీర్లను దర్శించుకున్న ఫోరమ్ నాయకులు.



సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ( జూలై 5) సంగారెడ్డి జిల్లా కేంద్రం పోతిరెడ్డి పల్లి లో మొహర్రం సందర్బంగా ప్రతిష్టించిన హజ్రత్ హుస్సేన్ హస్సేన్ పీర్లను దర్శించుకున్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఫిర్లకు పూలమాలలు వేసి హజ్రత్ హుస్సేన్ హస్సేన్ పీర్ల విశిష్టతను స్మరించుకున్నారు ఈ సందర్బంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ మొహర్రం పీర్లు త్యాగానికి ప్రతిరూపం అని త్యాగం సహనం ప్రేమ ద్వారా ప్రతి ఒక్కరు జీవిస్తే మెరుగైన సమాజం సాధ్యం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు పీర్లను దర్శించుకోవడం సంస్కృతి లో భాగం అని ఇలాంటి సాంప్రదాయాన్ని వచ్చేతరాలకు అందించాలని అన్నారు.ఇట్టి నిర్వాహకులు శ్రీనివాస్ సిద్దయ్య, దశరథ్, శ్రీకాంత్ నాగేశ్, చంటి లు పీర్ల దర్శనం కోసం వచ్చే భక్తులకి మంచి ఏర్పాట్లు చేయడం అభినందనియం అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిది పురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి గడ్డం పాండు రంగం,శ్రీకాంత్ స్థానిక యువ నాయకులు ఇంతియాజ్, అన్వర్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువత చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత సామరస్యానికి మరియు త్యాగానికి ప్రతీకగా మొహర్రం పర్వదినం నిలుస్తుందని బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి (జూలై 6) సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో హైదర్ టీం ఆధ్వర్యంలో మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హిందూ, ముస్లిం సోదరులు ఐక్యతతో మొహర్రం పర్వదినాన్ని నిర్వహించుకుంటున్నారు. ఇది మన రాష్ట్ర సంస్కృతి, సహనశక్తి, మరియు మానవీయ విలువలకు నిదర్శనం. మొహర్రం పర్వదినం కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, ధర్మ పరిరక్షణ మరియు నైతిక విలువల కోసం చేసిన త్యాగానికి గుర్తుగా జరుపుకోవలసిన దినం. మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అణచివేతకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన ఘట్టం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా హైదర్ టీం యువత చేపట్టిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రిథ్వీరాజ్ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి భావాలను పెంచుతాయని చెప్పారు. యువత ఏకాభిప్రాయంతో, మతభేదాలు లేకుండా ముందుకు సాగితే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, వినయ్, ఖుద్దూస్, ఇలియాస్, ఇమ్రాన్, నిసార్, సాజిద్, ఫైజాన్, సవుద్, ఖాజా, సోను, హషామ్ తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బాపూజీ జీవితం యువతకు మార్గదర్శకం

సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి (జూలై 6) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 39వ వర్ధంతిని పురస్కరించుకుని, పటాన్‌చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రేమతో 'బాపూజీ'గా పిలిచే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్య సంగ్రామంలో విశేషంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర ప్రభుత్వాలలో కీలక హోదాల్లో పనిచేసి ఒక విలక్షణ పరిపాలనదక్షుడిగా ప్రజల





అభిమానాన్ని చూరగొన్నారు అని పేర్కొన్నారు. ప్రత్యేకించి దేశంలోని షెడ్యూల్డ్ కులాలు, బడుగు%-%బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి అమోఘం. నేటి యువతకు మరియు ప్రజాప్రతినిధులకు ఆయన జీవితం ఒక ఆదర్శంగా నిలుస్తుంది," అని ప్రిథ్వీరాజ్ తెలిపారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం



హైదరాబాద్ సందేశం టైమ్స్ జూలై 7 : అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో.. నగరానికి చెందిన ఓ నిండు కుటుంబం సజీవ దహనం అయింది. నగరంలోని కొంపల్లి ప్రాంతానికి శ్రీవెంకట్ బెజుగం, తేజస్విని దంపతులు, వారి ఇద్దరు పిల్లలు సిద్ధార్థ్ బెజుగం, మ్రిదా బెజుగం దుర్మరణంపాలయ్యారు. శ్రీవెంకట్, తేజస్విని ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే. వీరు మూడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లి, డాల్సలో ఇల్లు కొనుక్కొని అక్కడే స్థిరపడ్డారు. ఇటీవలే శ్రీవెంకట్.. అట్లాంటాలోని తన అక్క ఇంటికి భార్య, పిల్లలతో సహా వెళ్లారు. వారంరోజులపాటు అక్కడే ఆనందంగా గడిపి తిరిగి వస్తుండగా.. ఆదివారం అర్ధరాత్రి గ్రీన్ కౌంటీ ఏరియాలో.. రాంగ్ రూట్‌లో వచ్చిన మినీ ట్రక్ వారి కారును ఢీ కొట్టింది. ట్రక్ వేగంగా ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. వెంకట్ కుటుంబం ప్రయాణిస్తున్న కారు మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయింది

# సంపాదకీయం

## అణుశాస్త్రవేత్త అపర ధన్వంతరి

క్యాన్సర్ వ్యాధి చికిత్సకు న్యూక్లియర్ పార్టికల్స్ పరిశోధన మరింత దోహదపడాలని అమెరికాలో శోధించి, తను పుట్టినగడ్డపై 30 ఏళ్లకు పైగా మహాత్మా గాంధీ మెమోరియల్ మెడికల్ (ఎంజీఎం) ట్రస్టు ద్వారా సేవ చేసిన గాంధేయవాది డాక్టర్ ముదుండి రామకృష్ణంరాజు. ప్రఖ్యాత శాస్త్రవేత్త స్వామి జ్ఞానానంద దగ్గర ఏడు సంవత్సరాలు పరిశోధన చేసి డి.ఎస్సీ పట్టా పొందిన సాధకుడు. రాష్ట్రపతిగా రాణించిన శాస్త్రవేత్త ఎ.పి.జె. అబ్దుల్ కలాం క్లాస్‌మేట్. 2013 సంవత్సరంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత అయిన డాక్టర్ ఎమ్.ఆర్ రాజు గత నెల 24న కన్నుమూయడం తెలుగు సమాజానికి తీరని లోటు. పరులకు ఉపయోగపడే పనులు మాత్రమే చేసే తండ్రిని చూసి స్ఫూర్తి పొందిన ఎమ్.ఆర్ రాజు తన 94 ఏళ్ల వయసులో భీమవరానికి దగ్గర ఉన్న పెద్ద అమిరం గ్రామంలోని ఎంజీఎం ట్రస్ట్ భవనంలో తృప్తిగా సేవలోనే కన్నుమూశారు. పదహారేళ్ళ వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన తన సహచరి సుభద్రారాజు... జీవితంలో, సేవాకార్యక్రమాలలో పెద్ద తోడుగా ఉండి మూడేళ్ల క్రితం మరణించడం డాక్టర్ రాజును తీవ్రంగా కలచి వేసింది.

1931 జూలై 15న జన్మించిన రామకృష్ణంరాజు మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎస్సీ, ఆ తర్వాత ఫిజిక్స్‌లో ఎం.ఎస్సీ చేశారు. పిమ్మట ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్త బి.ఆర్.రావు వద్ద ఎం.ఎస్సీ (బై రీసెర్చ్) పూర్తిచేసిన తర్వాత, ప్రఖ్యాత న్యూక్లియర్ సైంటిస్ట్ స్వామి జ్ఞానానంద (1896%–1969) వద్ద డాక్టర్ ఆఫ్ సైన్స్ పూర్తి చేశారు. తొలుత యోగిగా జీవితాన్ని కొనసాగించి, ఐన్‌స్టీన్ సాపేక్షతాసిద్ధాంతం కారణంగా న్యూక్లియర్ సైంటిస్ట్‌గా మారిన జ్ఞానానంద ప్రపంచ విజ్ఞాన చరిత్రలోనే చాలా ప్రత్యేకమైన వ్యక్తి. తండ్రి తర్వాత ఈ పరిశోధక గురువు ప్రభావం రాజు మీద చాలా ఉంది. కాబట్టే 1961లో క్యాన్సర్ చికిత్సకు న్యూక్లియర్ పార్టికల్స్ ఏ రకంగా తోడ్పడగలవని పరిశోధన కోసం డాక్టర్ రాజు అమెరికా వెళ్లారు. ప్రఖ్యాత మసాచుసెట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జనరల్ హాస్పిటల్, ఇంకా హార్వర్డ్‌లలో మరింత పరిశోధన చేసి, తొలుత పదేళ్లు బర్కిలీలోని లారెన్స్ రేడియేషన్ లేబరేటరీలో జి.హెచ్ లారెన్స్‌తో కలిసి శ్రమించారు. తర్వాత 1971లో లాస్ ఆల్మోస్ నేషనల్ లాబోరేటరీలో బయోఫిజిస్ట్‌గా 23 ఏళ్ల పరిశోధనాజీవితం గడిపారు. 1981లో 3000 మంది శాస్త్రవేత్తలు, ఇంజినీర్లలో ఎంపిక చేయబడిన 25 మందిలో ఒకరుగా గుర్తింపు పొందారు. దాదాపు అదే సమయంలో తను ఉద్యోగం చేసే పరిశోధనాశాలలో 'విజ్ఞాన శాస్త్రంలో సృజనాత్మకత' గురించి ప్రఖ్యాత తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తితో ప్రసంగంబీ అటు తర్వాత శాస్త్రవేత్తలతో వారి ముఖాముఖీ సంభాషణ ఏర్పాటు చేసి, విభిన్నమైన చరిత్రకు శ్రీకారం చుట్టారు. రామకృష్ణంరాజు దంపతులు 1994లో భారతదేశం తిరిగి వచ్చారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొనడమే కాకుండా, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిన ఘడియలను దుర్గాబాయి దేశముఖ్‌తో కలిసి పంచుకున్న అదృష్టం సుభద్రది. గ్రామీణ ఆరోగ్యం కోసం సుభద్ర 1976లో ఎంజీఎంను పెద్ద అమిరంలో ప్రారంభించి కంటి చూపు, మహిళల సాధారణ ఆరోగ్యం, సర్వికల్ క్యాన్సర్ వంటి సమస్యల పరిష్కారాల పట్ల దృష్టి పెట్టారు. 1994లో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని భీమవరానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద అమిరం గ్రామంలో ఉన్న ఎంజీఎం ట్రస్టు కార్యక్రమాలను గ్రామీణారోగ్యం, గ్రామీణ విద్య, పల్లె ప్రాంతాల్లో క్యాన్సర్ సమస్య నివారణ వైపుగా మరింత విస్తృత పరిచారు ఎం.ఆర్.రాజు దంపతులు. తన పరిశోధనతో ముడిపడి ఉన్న సంస్థలు, శాస్త్రవేత్తల సహకారంతో వీరు 'రూరల్ క్యాన్సర్ సెంటర్'ను 2006 జనవరి 9న అప్పటి రాష్ట్రపతి, ఎ.పి.జె కలామ్‌తో ప్రారంభింపజేశారు. గ్రామీణ ప్రాంతాలకు రేడియేషన్ చికిత్స, సైన్స్ అండ్ సోషల్ సర్వీస్ వంటి అంశాలపై శాస్త్రవేత్తలకు అవగాహన కల్పించే రీతిలో ఈ ట్రస్ట్ ఏర్పాటు చేసిన సదస్సులలో ఆటమిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్లు అనిల్ కకోద్కర్, కుమార్ బెనర్జీ పాల్గొనడం విశేషం. రూరల్ క్యాన్సర్ సెంటర్‌లో నమోదైన 3200 మంది పేషంట్లలో 1400 మంది రేడియేషన్ థెరపీ పొందారు. స్థానిక అధికారులతో, తనతో పని చేసిన శాస్త్రవేత్తల సహకారంతో ఎంజీఎం ట్రస్ట్ చాలా రకాల సేవలు మూడు దశాబ్దాలుగా చేస్తోంది.వాస్తవాలను ఖాతరు చేయకుండా ఇతరులు చేసిన విమర్శలు, పొగడ్తలు వంటి ట్రాష్‌ను గుర్తుపెట్టుకోవడానికి మన మెమరీని వాడుతున్నామని డాక్టర్ ఎమ్.ఆర్ రాజు భావించేవారు. న్యూక్లియర్ పార్టికల్స్ ఉపయోగాలకు సంబంధించిన రేడియేషన్ ఫిజిక్స్, రేడియో బయాలజీ విభాగాలలో 140 పరిశోధనా పత్రాలతో పాటు ఎన్నో సమీక్షావ్యాసాలు, అధ్యయనాంశాలు రాసిన డాక్టర్ రాజు 'హెవీ పార్టికల్ రేడియో థెరపీ' అనే పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అలాగే క్యాన్సర్‌కు సంబంధించి మంచి అవగాహన కలిగించే పుస్తకం ఇంగ్లీషు, తెలుగు భాషల్లో వెలువడి ప్రాచుర్యం పొందింది.

## ఎయు ప్రొఫెసర్ కు ప్రతిష్టాత్మకమైన
# గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు




ఎంవిపి కాలనీ : (సందేశం టైమ్స్) జూలై 07: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్, పరిశోధన సామాజిక ఆవిష్కరణలకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ మేకాకు ప్రతిష్టాత్మకమైన నెక్సస్ సినర్జీ అవార్డ్స్, 2025 లో "గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు" లభించింది. జూలై 4న జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవం సమ్మిళిత అభివృద్ధిని పెంపొందించడానికి సాంకేతికతను సామాజిక అవసరాలతో అనుసంధానించడంలో ఆయన చేసిన కృషిని గుర్తించి అందించారు. డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ, ప్రపంచ వేదికపై డాక్టర్ అంబేద్కర్ ఆదర్శాలను ప్రోత్సహించడంలో ప్రొఫెసర్ స్టీఫెన్ చేసిన కృషిని ప్రశంసించింది. సామాజిక న్యాయం ,సాంకేతిక ఆవిష్కరణలకు అంకితం చేయబడిన అతని భవిష్యత్ ప్రయత్నాలలో ఆయనకు నిరంతర విజయం చేకూరాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పోలాండ్‌లోని బైడ్‌గోస్జ్‌లోని డబ్ల్యు ఎస్ జి యూనివర్సిటీలో జరిగిన ప్రతిష్టాత్మక స్ప్రింగర్ అంతర్జాతీయ సదస్సు "నెట్‌వర్కింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఎక్స్‌పర్ట్ అప్లికేషన్స్ అండ్ సెక్యూరిటీ" –2025 లో ముఖ్య వక్తగా ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ పాల్గొని మాట్లాడారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ చేపట్టిన పరిశోధనా కార్యక్రమాలను, ముఖ్యంగా "కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ అక్షరాస్యత వేదిక ద్వారా అట్టడుగు వర్గాలకు సాధికారత" అనే ప్రధాన ప్రాజెక్టును వివరిస్తూ ముఖ్య ప్రసంగం చేశారు. ఈ మార్గదర్శక ప్రాజెక్ట్ గ్రామీణ ,అట్టడుగు వర్గాల ప్రజలను డిజిటల్‌గా అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సును ఉపయోగించి అక్షరాస్యత , సామాజిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా అభివృద్ధి చేయబడిన ఒక నమూనా అప్లికేషన్ విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలంలోని ఐదు గ్రామాలలో విజయవంతంగా అమలు చేయబడింది. సమగ్ర క్షేత్ర సర్వేలు మరియు పూర్వ–మరియు–తరువాత–అమలు డేటా యొక్క తులనాత్మక విశ్లేషణ ద్వారా నిరూపించబడిన ప్రాజెక్ట్ యొక్క ప్రభావం, డిజిటల్ అవగాహన, సమాజ భాగస్వామ్యంలో గణనీయమైన మెరుగుదలలను ప్రదర్శించిందని వివరించారు. సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాలందరికీ సమాన అవకాశాలపై దృష్టి సారించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదర్శాలకు అనుగుణంగా, సాంకేతికత సహకారంతో సామాజిక ఉన్నతికి శక్తివంతమైన సాధనాలుగా ఎలా ఉపయోగపడతాయో ప్రొఫెసర్ స్టీఫెన్ తెలియజేశారు.

# కన్నులు పండుగగా కుళ్లాయి స్వామి అగ్నిగుండ ప్రవేశం



నార్పల : (సందేశం టైమ్స్) జూలై 07: మండల పరిధిలోని గూగుడు గ్రామంలో జరుగుతున్న గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు గూగూడు కుల్లాయి స్వామి అగ్నిగుండ ప్రవేశం కన్నుల పండుగగా సాగింది. ఈ వేడుకను తిలకించడానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రధాన అర్చకులు హుస్సేనప్ప చదివింపులు (ఫహేహా) చేసి అగ్నిగుండంలో దిగారు. ఆయనతోపాటు పలువురు భక్తులు కూడా అగ్నిగుండంలో దిగారు. చివరగా గూగూడు కుళ్లాయి స్వామి అగ్నిగుండ ప్రవేశం చేయగానే భక్తులు పెద్దపెట్టున గోవింద నామస్మనరులు చేశారు. గూగూడు గ్రామ మొత్తం గోవింద నామస్మరణలతో మార్మోగింది. అనంతరం పలువురు భక్తులు కుల్లాయి స్వామి అగ్నిగుండం వద్ద జంతు బలులు ఇచ్చి కందూరీల నిర్వహణకు ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు కుల్లాయి స్వామి జలధికి తరలి వెళ్తారు. బుధవారం రాత్రి కుళాయి స్వామి చివరి దర్శనంతో గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. అగ్నిగుండ ప్రవేశ సందర్భంగా భక్తుల మధ్య తోపులాట జరగకుండా డి.ఎస్.పి వెంకటేశులు సిఐ కౌలుట్లయ్య ఎస్సై సాగర్ కుల్లాయి స్వామి ఆలయ పరిసరాల్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నగదు బదిలీ వద్దు..
# ప్రజా పంపిణీ ముద్దు



దొనకొండ :(సందేశం టైమ్స్) జూలై 07: నగదు బదిలీ పేరుతో ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఆలో చనను ప్రభుత్వం విరమించుకోవాలని నగదు బదిలీ వద్దని, ప్రజాపంపిణీ ముద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పేర్కొన్నారు. దొనకొండలో వ్యవసాయ కార్మికసంఘం నాయకుడు కుందుర్తి అనీల్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే అది పేదల ఆకలి సమస్యను పెంచటమే కాక రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఉండదన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ఖరీఫ్, రబీ రెండు సీజన్‌లలో రాష్ట్రంలో 50 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ లేకుంటే అంత మొత్తంలో ధాన్యాన్ని సేకరించే అవకాశం ఉండదన్నారు. ఫలితంగా ధాన్యం ధర గిట్టుబాటు కాక రైతులు దెబ్బతింటారన్నారు. అసలే వ్యవసాయ సంక్షోభంలో ఉన్న రైతాంగం ఆత్మహత్యలు దీనితో మరింత పెరుగుతాయన్నారు. నగదు బదిలీ పథకంతో చౌకధరల దుకాణాలు తొలగిస్తే నిత్యావ సర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించబడి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ లేకుంటే అందులో పనిచేసే వేలాదిమంది కార్మికుల జీవితాలు అన్యాయమవుతాయన్నారు. ఆహార భద్రతా చట్టాన్ని సక్రమంగా అమల్లోకి తెచ్చి 14 రకాల నిత్యావసర వస్తువులు ప్రజాపంపిణీ ద్వారా ప్రజలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ రేషన్ సరుకుల వాహనాల రద్దు చేసినందున ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. గ్రామాలకు దూరంగా ఉన్న రేషన్‌షాపుల నుంచి సరుకులు తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల కార్యకర్తలు అంజిబాబు, ఎం సంతోష్, శ్రీనివాసరావు, వెంకటయ్య, ప్రభాకర్ మరికొందరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వారాలు నుంచి ఉపాధి లేక ఇబ్బందులు

పుట్లూరు : (సందేశం టైమ్స్) జూలై 07: మండలంలో గత మూడు వారాల నుంచి ఉపాధి పనులు కల్పించకపోవడంతో ఉపాధి కూలీలు కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల పొలాలకు వెళ్లి పనులు చేసుకుందామనుకుంటే అసలే వర్షాలు లేక పోవడంతో రైతుల పొలాల లో కూడా పని లేకపోవడంతో రైతులు కూలీలను పిలుచుకొని పనులు చేయించా లేకపోతే పోతున్నారు. దీంతో ఉపాధి హామీ పనుల కు వెళ్లి పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుందాం అనుకుంటే మూడు వారాల నుంచి ఉపాధి పనులు కూడా పెట్టలేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ సిబ్బంది స్పందించి వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని మండల ఉపాధి మీ కూలీలు కూర్చున్నారు.

# నెరవేరిన కల



వేపాడ:(సందేశం టైమ్స్) జూలై 07: ఎస్.కోట ఆర్టీసీ డిపో నుంచి సోంపురం, జాకేరు, చామలాపల్లి, మారిక రోడ్డు, పోతు బందిపాలెం, దబ్బరాజుపేట, వేపాడ మీదుగా బక్కు నాయుడుపేట వద్ద గల ఏపీ ఆదర్శ పాఠశాలకు బడి బస్సు ఏర్పాటు చేయాలని ఆయా రూట్లలో గల గిరిజన గ్రామాలు, దళిత వాడల ప్రజల ఆకాంక్ష మేరకు సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు అలుపెరగని పోరాటానికి సోమవారం ఫలితం దక్కింది. డిసిఎం ఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను దొరల ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ బడి బస్సును ఏర్పాటు చేయగా జిల్లా డిపిటిఓ, జి.వరలక్ష్మి, టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, జాకేరు గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు రిబ్బను కట్ చేసి బస్సును ప్రారంభించారు. బడి బస్సు ప్రారంభోత్సవానికి జాకేరు గ్రామ పెద్ద బుద్ధ అప్పలనాయుడు గ్రామ ప్రజలతో కలిసి బడి బస్సును అరటి చెట్లు, పూల దండలతో అందంగా అలంకరించారు. బస్సు ఏర్పాటు చేసినందుకు డిపో మేనేజర్ కు, సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా రిక్కి అప్పారావుకు పూలమాల వేసి దుస్సాలోతో సత్కరించారు. బడి బస్సు ఆ రూట్లలో ఆయా గ్రామాలకు చేరేసరికి గ్రామాలలో గల గ్రామ ప్రజలు, విద్యార్థులు బస్సు రాకను చూసి ఆనందోత్సాహాలతో కేరింతలు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ వెంకట్రావు, ఐ టిడిపి మండల అధ్యక్షులు సేనాపతి గణేష్, జగ్గయ్యపేట వైస్ సర్పంచ్ వంటాకుల శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు సిరికి రమణ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు, ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# సింహాచల గిరిప్రదక్షిణలో బాలల హక్కులకు ప్రాధాన్యతనివ్వండి : చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం



ఎంవిపి కాలనీ :(సందేశం టైమ్స్) జూలై 07: ఈ నెల 9న సింహగిరి చుట్టూ 32 కిలోమీటర్లు ప్రాంతంలో జరగనున్న గిరి ప్రదక్షిణలో మన రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది పిల్లలు, పెద్దలు హాజరయ్యే అవకాశమున్నందున, బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమంతో మమేకమై ఉన్న వివిధ అంశాలపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, విశాఖపట్నం జిల్లా అధికార యంత్రాంగం, సింహాచల దేవస్థానం అధికారులు ఉమ్మడి చర్యలు చేపట్టాలని చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం కోరారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ ఫోరం తరపున సంభందిత శాఖల ఉన్నతాధికారులకు వీటికి సంభందిత లేఖలు వ్రాసినట్టు చెప్పారు. ప్రధానంగా ఈ గిరి ప్రదక్షిణ జరిగే మొత్తం ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక మరుగుదొడ్లు, పిల్లల వైద్య నిపుణులతో కూడిన ప్రత్యేక మెడికల్ క్యాంపులు, మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని కోరారు,దారి పొడవునా ప్రభుత్వేతర(ఎన్జీఓ) సంస్థల సమన్వయంతో బాలల హక్కులు చట్టాలపై, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. అలాగే గిరి ప్రదక్షిణ ముగిసిన అనంతరం సింహగిరిపై స్వామివారి దర్శనం కల్పించడంలో బాలలకు, గర్భిణీ, బాలింతలకు ప్రత్యేక క్యూ లైన్లు, లైన్లులో వేడిపాలు, బిస్కెట్లు విరివిగా సరఫరా చేసేలా ప్రణాళికాయుత చర్యలు చేపట్టి బాలల హక్కుల పరిరక్షణకు పూర్తి ప్రాధాన్యత కల్పించాలని లేఖల్లో కోరినట్టు సీతారాం తెలిపారు.

# అదే మిల్లులో మరో 60 టన్నులు!




ప్రత్తిపాడు :(సందేశం టైమ్స్) జూలై 07: నియోజకవర్గ పరిధిలోని వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో రేషన్ బియ్యం భారీ నిల్వలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక శ్రీవల్లి రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారం మేరకు డిఎస్పీ జి.భానోదయ, సిఐ రమానాయక్ తనిఖీలు చేపట్టారు. 60 టన్నులకుపైగా నిల్వలను గుర్తించి రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులకు తెలిపారు. వట్టిచెరుకూరు తహశీల్దార్ క్షమారాణి, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ శివశంకర్ వెంటనే మిల్లు వద్దకు చెరుకుని బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఇదే మిల్లులో ఏడు నెలల కిందట రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీ చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 10 టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఇకపై అక్రమ రవాణాకు తావివ్వబోమని ప్రకటించారు. అయినా ప్రస్తుతం అదే మిల్లులో అంతకంటే ఎక్కువ బియ్యం పట్టుబడడం చర్చనీయాంశమైంది.

# 22 వేల మందిలో 3 వేల మందికే పట్టాలు




తాడేపల్లి :(సందేశం టైమ్స్) జూలై 07: మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి పట్టణంతో కలుపుకొని వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 22 వేలమంది ఇళ్ల పట్టాల కోసం ఎదురు చూస్తున్నారని, అయితే 3 వేల మందికే పట్టాలతో మంత్రి లోకేష్ సరిపెట్టారని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. తాడేపల్లికి వచ్చిన ఆయన స్థానిక మేక అమరారెడ్డి భవన్లో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు అర్హులందరికీ ఇంటి పట్టాలు ఇస్తానని లోకేష్ వాగ్దానం చేశారని, తొలి విడతగా 5000 ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసినా 3 వేల మందికే ఇచ్చారని అన్నారు. తాడేపల్లి పట్టణంలో బైపాస్ రోడ్‌లో పెద్ద ఎత్తున అపార్ట్మెంట్, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇక్కడ ప్రధానంగా మురుగు సమస్య తీవ్ర వేసిందని, అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ నిర్మాణ హామీని అమలు చేయాలని కోరారు. పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి రెండు సెంట్లు స్థలం ఇస్తానన్న వాగ్దానం మేరకు తాడేపల్లి ప్రాంతంలో 6000 మంది ఇళ్ల స్థలాలకు అర్హులున్న ప్రభుత్వ అధికారులకు గుర్తించారని తెలిపారు. వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రాజధానిలో ఇళ్ల స్థలాలిచ్చిన వారి జాబితా ప్రకారం న్యాయం చేయాలన్నారు. తాడేపల్లి సీతానగరంలో పుష్కరాల బాధితుల గోడు వర్ణనాతీతంగా ఉందని చెప్పారు. మళ్లీ పుష్కరాలు రాబోతున్నా వారి సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 225 రోజుల నుండి దీక్షలు చేస్తున్న, 300 కుటుంబాలతో ముడిపడి ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యనూ పరిష్కరించాల్సిన బాధ్యత మంత్రి లోకేష్‌పై ఉందన్నారు. తాడేపల్లి మహానాడులో రూ.కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరగబోతుందని ప్రకటనలే గాని కార్యరూపం దాల్చడం లేదని అన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు ఇస్తామని ఎన్నికలప్పుడు చెప్పినా ఇప్పటికీ ఒకరికి కూడా కొత్తగా మంజూరు చేయలేదని విమర్శించకచారు. సామాజిక పింఛన్ల కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని చెప్పారు. తాడేపల్లి ఫారెస్ట్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, రైల్వే స్థలాల్లో నివాసముంటున్న వారికి పట్టాల అందజేస్తామని, బకింగ్ హామ్ కాల్వపై డబల్ లైన్ బ్రిడ్జి నిర్మిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలను ఎప్పటికి అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు డి.విజయభాస్కర్‌రెడ్డి, ఎన్.దుర్గారావు పాల్గొన్నారు.

# ఉపాధి రోడ్లకు బిల్లుల గండం!



దేవరాపల్లి :(సందేశం టైమ్స్) జూలై 07:కాంట్రాక్టర్లకు రూ.132కోట్ల మేర బిల్లులు చెల్లించకపోవడంతో ఉపాధి హామీ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు డి వెంకన్న విమర్శించారు. బిల్లు బకాయిలను వెంటనే చేపట్టి, రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వాలాబు పంచాయతీలో పూలగరువు, రామన్నపాలెం, బుచ్చంపాలెం, బొడ్డగుమ్మి, కోనాం, కోడాపల్లి, బొర్రచింత, తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా రూ.12 కోట్లుతో రోడ్లు మంజూరు చేసి పనులు చేపట్టగా, కేవలం రూ.40 లక్షల నిధులు మంజూరు చేసారని, దీంతో పనుల ప్రాప్తికి బిల్లులు ఇవ్వకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. వీరబద్రిపేటకు రూ.84 లక్షలతో బిటి రోడ్డు మంజూరుకాగా మట్టి పనిచేసి వదిలేశారన్నారు. నేరెళ్ళపూడి బోడిగరువు మదనగరువు గ్రామాలకు రూ.1,90 కోట్లుతో మంజూరైన రోడ్లు అసంపూర్తిగా నిలిచి పోయాయన్నారు. శంకరం పంచాయతీ తాడివలస, గొప్పూరు, రాజంపేట, వేలంపాడు మామిడిపాలెం, కొత్తవలస గ్రామాలకు రూ.9,20 లక్షలతో ఎర్త్ వర్క్ పనులు నిలుపుదల చేసారన్నారు. ప్రస్తుతం వర్షాల సీజన్‌లో అసంపూర్తి రోడ్లన్నీ అధ్వానంగా మారి, రాకపోకలకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉందని, అత్యవసర సమయంలో 104,108 వాహనాలు రాలేని స్థితిలో గర్భిణులు, రోగులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చేసిన పనులకు అధికారులు బిల్లులు అప్‌లోడ్ చేస్తున్నా.నిధులు రాకపోవడంతో చెల్లింపులు జరగడం లేదని, అప్పులు చేసి సిసి రోడ్లు, ఇతర పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు రూ.132కోట్ల బిల్లుబకాయిలు ఎప్పుడు చెల్లిస్తారోనని ఎదురు చూస్తున్నారన్నారు. గతేడాది అక్టోబర్ 14న పల్లెపండుగలో గ్రామసభలు నిర్వహించి, ఆర్భాటంగా మంజూరు చేసి, సిసిరోడ్లు, డ్రైనేజీలు, ఇతర నిర్మాణాలకు కాంట్రాక్టర్లుపై ఒత్తిడి తెచ్చి పనులు చేయించిన అధికారులు, ఫిబ్రవరి 15 వరకు చేపట్టిన పనులకు తొలిదశలో బిల్లులు అప్‌లోడ్ చేసినా నాలుగు నెలలుగా చెల్లింపులు లేకపోవడం దుర్మార్గమన్నారు. రూ.143కోట్లకు బిల్లులు అప్‌లోడ్ చేస్తే, కేవలం రూ.11కోట్ల నిధులు విడుదల చేస్తే కాంట్రాక్టర్లు పనులెలా చేయగలరని ప్రశ్నించారు.

# గోదావరిలో వరద పరవళ్లు



(సందేశం టైమ్స్) జూలై 07:కొవ్వూరు దిగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో గడిచిన నాలుగు రోజుల నుంచి వరద నీరు క్రమంగా పెరుగుతోంది. గోష్పాద క్షేత్రం వద్ద గోదావరి నిండుగా ప్రవహిస్తోంది. 2,25,676 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్టు గోదావరి హెడ్ వర్క్స్ ఇఇ జి.శ్రీనివాస్ తెలిపారు. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 122 గేట్లు ఎత్తి 2,18,257 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో సాగునీటి అవసరాల నిమిత్తం 12,450 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. తూర్పు డెల్టాకు 4200, సెంట్రల్ డెల్టాకు 2,450, పశ్చిమ డెల్టాకు 5800 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు భద్రాచలంలో 18.50 అడుగుల నీటిమట్టం నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. ఎగువ ప్రాంతంలో గోదావరి క్యాచ్‌మెంట్ ఏరియాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ఉధతి మరో రెండు మూడు రోజులు

# చినుకు.. కినుక.!



ఒంగోలు, (సందేశం టైమ్స్) జూలై 07: జిల్లాలో ఏటా ఖరీఫ్ సీజన్‌లో సుమారు 4.63 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయి. అధికారిక లెక్క ప్రకారం జూన్ 1 నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు ఖరీఫ్ సీజన్ లెక్క. మే రెండో పక్షంలో జల్లులు ప్రారంభమవుతాయి. తొలకరి పైర్లు నువ్వు, పెసర, సజ్జ, పచ్చిరొట్ట ఎరువుల పంటలైన జనుము, జీలుగ, పిల్లిపెసర, ఇతర పశుగ్రాస పంటలు వేస్తారు. జూన్ ఆఖరు, జూలై తొలిపక్షం వరకు ఈ పైర్లు వేస్తుంటారు. మూడు నెలల్లో ఈ పంటలు చేతికి రావడంతోపాటు ఆ భూములలో రబీ సీజన్‌లో పొగాకు వరి, మినుము, మిర్చి, మొక్కజొన్న ఇతరత్రా పంటలు వేస్తారు. అదేసమయంలో ప్రధాన ఖరీఫ్ పంటలైన కంది, పత్తి, మిర్చి ఇతరత్రా పంటల సాగు జూన్ చివరి వారం నుంచి ప్రారంభిస్తారు. ఈ సమయంలో ఖరీఫకు సంబంధించి జిల్లాలో ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతంలో ముమ్మరంగా సేద్యాలు, విత్తనాలు వేయడం, మొక్కలు నాటడం వంటి పనులు జరుగుతుంటాయి. ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉంది. ఈఏడాది గతంలో ఎన్నడూ లేనివిధంగా రోహిణి కార్తెలో విస్తారంగా వర్షాలు కురిశాయి. అలాగే నైరుతిపవనాలు కూడా వారం ముందే వచ్చాయి. దీంతో ఈ సీజన్ బాగా ఉంటుందని రైతాంగం భావించింది. సాగుకు ముందుగానే ఉపక్రమించారు. ఆ తర్వాత వర్షాలు మొహం చాటేశాయి.

జూన్‌లోనూ లోటు వర్షపాతం

నైరుతి రుతుపవనాలు ఆశించిన మేర జూన్‌లో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. జూన్‌లో 58.0 మి.మీ. సాధారణ వర్షపాతంకాగా కేవలం 37.40 మి.మీ. మాత్రమే నమోదైంది. దాదాపు 35.40శాతం లోటు వర్షపాతమే కాక పడిన కొద్దిపాటి జల్లులు కూడా పెద్దగా ఉపకరించలేదు. దీంతో జూన్‌లో పంటల సాగు ముందుకు సాగలేదు. మేలో 53.0 మి.మీ. సాధారణ వర్షపాతానికిగాను 113.0 మి.మీ. కురిసింది. కొన్ని మండలాల్లో మూడు, నాలుగు రేట్లు అదనంగా కూడా కురిసింది.

# మూడేళ్లుగా.. ఇంతేగా!



కోరుకొండ,(సందేశం టైమ్స్) జూలై 07: కోరుకొండ, ముగ్గళ్ల గ్రామాల మధ్య వైసీపీ హయాంలో మూడేళ్ల క్రితం రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. సుమారు 10కిలోమీటర్ల మేర రెండు మండలాలను కలిపే ఈ ప్రధాన రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించడానికి పనులు చేపట్టారు. మార్గం మధ్యలో మునగాల తోట కాలువ సమీపంలోను, రాజు చెరువు సప్టె కాలువ వద్ద వంతెనలు నిర్మించాల్సి ఉంది. అందుకోసం రోడ్డు మధ్యన గండి కొట్టి ప్రయాణిలకు డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేశారు. అయితే కాంట్రాక్టర్‌కు ప్రభు త్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు మ ధ్యలో ఆపివేశారు. అప్పటి నుంచి ముగ్గళ్ల, కూనవరం, మునగాల, కాపవరం, కోరుకొండ గ్రామాల మీదుగా సీతానగరం వెళ్లే ప్రయాణికులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ప్రతి నిత్యం అనేక మంది ఈ రోడ్డులో ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలో గత ఏడాది తోట కాలువ వరద ఉధృ తికి గండిపడి డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. అప్పటి నుంచి కోరుకొండకు మార్గం లేదు. అలా గే కాపవరం, కోరుకొండ గ్రామస్థులు మునగాల, కూనవరం వెళ్లేందుకు మార్గం లేదు. దీంతో 3 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి శ్రీరంగప ట్నం మీదుగా వెళ్లాల్సి వచ్చేది. గత ఏడాదంతా ప్రజలు ప్రయాణం చేసి ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన కాంట్రాక్టర్లతో మా ట్లాడి తోట కాలువ వద్ద వంతెన నిర్మాణ పను లు ప్రారంభించారు. అయితే గత డిసెంబర్‌లో ప్రారంభమైన ఈ పనులు నేటికి పూర్తి కాలేదు. దీంతో మరోసారి తోట కాలువ వరదకు డైవర్షన్‌లో వేసిన తూరలు కొట్టుకుపోయాయి. దీంతో కూనవరం, మునగాల గ్రామాలకు కష్టాలు మొ దలయ్యాయి. శ్రీరంగపట్నం మీదుగా చుట్టూ తిరిగి కోరుకొండకు వస్తున్నారు. తక్షణం వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని పది గ్రా మాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# బడికి వెళదాం!

రాజమహేంద్రవరం: (సందేశం టైమ్స్) జూలై 07: పాఠశాలలు, కళాశాలలు ముస్తాబవుతున్నాయి.. పేరెంట్స్ టీచర్ మీటింగ్‌కు సన్నద్ధమ వుతున్నాయి.కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ నెల 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమావేశాలు నిర్వహించడం రెండోసారి. ఆ రోజున అమ్మపేరుతో మొక్కలు నాటడం, ఫొటో బూత్ వద్ద తల్లిదండ్రులతో ఫొటోలు దిగడం, ఆటలపోటీలు, సహపంక్తి భోజనాలు ఇలా పండుగ వాతావరణంలో సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలిసారి గతేడాది డిసెంబరు నెలలో నిర్వహించిన మెగా పీటీఎం విజయవంతం కావడంతో ఈసారి మెగా పీటీఎం-2.0 నిర్వహిస్తున్నారు.

అందరి భాగస్వామ్యంతో..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. రాష్ట్ర విద్యాశాఖా మం త్రి నారా లోకేశ్ పాఠశాలలు, కళాశాలల పనితీరు, విద్యాబోధనలో పలు మార్పులు తెచ్చా రు. వీటిని తల్లిదండ్రులకు వివరించడం, పాఠశాలల అభివృద్ధిలో వారితో పాటు పూర్వ విద్యార్థులు, విద్యారంగ ప్రముఖులు, దాతలను భాగస్వాములు చేయడం లక్ష్యంగా దేశంలోని విద్యారంగ చరిత్రలో తొలిసారి గతేడాది డిసెంబరు 7న నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సత్ఫలితాలను ఇచ్చింది. రెండో విడత ఈనెల 10న ఈ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

# ఆషాఢాం!

## ఆకర్షణీయమైన ప్రకటనలతో బురిడీ
## నాసిరకం.. ప్రముఖ బ్రాండ్లకీ నకిలీ
## జనం ఆశతో కోట్లలో వ్యాపారం




రాజమహేంద్రవరం:(సందేశం టైమ్స్) జూలై 07: ఆషాఢంలో ఆకర్షణీయమైన ప్రకటనలతో జనాలను బురిడీ కొట్టించే మోళీ మొదలైపోతోంది. నిల్వ సరుకును అంటకట్టడం, నాసిరకంపై రెట్టింపు సొమ్ము లాగేయడానికి దుకాణాలకు ఓ మంచి అవకాశం చిక్కుతోంది. ఓ రూపాయి మిగులుతుందనే అమాయక జనం ఆశను ఆస రాగా చేసుకుని దగా చేయడం పరిపాటిగా మారిపోయింది. ఏకంగా 80 శాతం వరకూ రాయితీ ఇచ్చేస్తున్నారు. గతంలో ఈ మోసంలో కూడా కాస్త నిజాయితీ ఉండేది. రాను రాను మోసం పెరిగిపోయింది.దీంతో ఆ వస్త్రాలు మరో ఆషాఢాన్ని చూడలేకపోతున్నాయి. అయినా 'ఆషాఢం డిస్కౌంట్' మాట చెవిన పడగానే.. జనం ఎగబడడంలో మాత్రం డిస్కౌంట్ ఉండడం లేదు.ఆషాఢం మార్కెట్ మాయపై ప్రత్యేక కథనం.

ఒకనాడు ఆషాఢం అంటే వస్త్ర దుకాణాలకు అసలు వ్యాపారం ఉండేది కాదు.. అటువంటిది ఒక్క ఐడియా వ్యాపారాన్నే మార్చేసింది.. జనాలను షాపుల చుట్టూ తిరిగేలా చేస్తుంది.. అదే డిస్కౌంట్..10 నుంచి 90 శాతం వరకూ డిస్కౌ ంట్ ఇచ్చేస్తున్నారు. జనం అలాగే ఎగబడి కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 వేలు పైనే వస్త్ర దుకాణాలు ఉంటాయి. వీటిలో అత్య ధికంగా ఒక్క రాజమహేంద్రవరంలోనే ఉంటాయి.ఈ ఒక్క ఆషాఢంలోనే కోట్లాది రూపా యల వ్యాపారం జరుగుతుందని యజమానులే చెబు తున్నారు.ఎందుకంటే ఆషాఢం తరువాత వచ్చేది శ్రావణమాసం కావడంతో ఇప్పటి నుంచే సన్నద్ధ మైపోతారు. డిస్కౌంట్ చీరలు కొంటారు.

నాడు వ్యాపారం నిల్.. నేడు ఫుల్..

ఆషాఢమాసం వచ్చిందంటే 'ఆషాఢం డిస్కౌ ంట్ సేల్' అనే బోర్డులు దాదాపు అన్ని దుకా ణాల వద్ద చూస్తుంటాం. ఆషాఢం డిస్కౌంట్లకు ఎదురు చూసేవాళ్లూ లేకపోలేదు. వస్త్రాలు, చెప్పుల షాపుల వద్ద ఎక్కువగా రాయితీలు కన బడుతుంటాయి. వ్యాపారం ముసు గులో ఒకరికి మించి మరొకరు రాయితీలను ప్రకటిస్తుంటారు. ఆషాఢంలో సాధారణంగా పెద్దగా వ్యాపారాలు సాగవు. దీంతో బేరాలు పెరగడానికి డిస్కౌంట్లు పెడుతుంటారు. కొన్నేళ్ల కిందట డిస్కౌంట్లు కాస్త సహేతుకంగా సాగేవి. వ్యాపారులు ఆషాఢంలో పాత స్టాకును క్లియర్ చేసుకునేవారు. రాను రాను ఆషాఢం సేల్స్ అంటే మోసానికి నిలు వెత్తు నిదర్శనంగా మారిపోయింది. అసలు ధర లను ఇష్టానుసారం వేస్తూ తగ్గింపును భారీ గా చూపించి ప్లాట్‌ఫాం సరుకును పెద్ద దుకా ణా ల్లో సైతం అమ్ముతున్నారనే ఆరోపణలున్నాయి.

అసలు ధర ఎంతబ్బా?

వస్త్రాలు, చెప్పులు, బూట్లు వంటి వాటి అసలు ధరలు చెప్పడం ఎవరి తరమూ కాదు. వ్యాపారులు ఎంతకు హోల్‌సేల్‌గా కొంటున్నారో.. వాటికి రవాణా తదితర ఖర్చులతో కలిపి ధర ఎంత నిర్ణయించాలో అనే సహేతుకత లేదు. దీనిపై ఎవరి నియంత్రణా లేదు. ధరల నిర్ణ యం, తనిఖీల్లో ప్రభుత్వ యంత్రాంగం పాత్రా అంతంత మాత్రమే. దీంతో ధరలను ఇష్టానుసారం వేస్తుంటారు. ఉదాహరణకు ఒక చీర ధర రూ.5 వేలు చూపించి 60 శాతం డిస్కౌంట్ అంటూ రూ.3 వేలు మినహాయిస్తారు. రూ.2 వేలకే రూ.5 వేల విలువ చేసే చీర అంటే జనం ఎగబడతారు. వాస్తవానికి ఎంఆర్పీ అంటే గరిష్ఠ చిల్లర ధర. వ్యాపారులు దీనిని చూపించి తగ్గిం చడం కుదరదంటూ బురిడీ కొట్టిస్తారు. ఎం ఆర్పీపై కూడా తగ్గింపు ఇస్తున్నామంటూ దయ చూపించేస్తారు. వాస్తవానికి ఆ స్టిక్కర్లన్నీ వాళ్లు అంటించినవే కదా!. పైగా ఎంఆర్పీపై బేరమాడే వెసులుబాటు కచ్చితంగా వినియోగదారుడికి ఉందనే విషయం ఎంత మందికి తెలుసు?.

రాయితీలో కిటుకు

ఆషాఢంలో క్లియరెన్స్ సేల్ కాస్తా డిస్కౌంట్ ధమాకాగా మారిపోయింది. ఎవరైనా రూ.100కి కొని రూ.40కి విక్రయిస్తారా? కచ్చితంగా జర గదు. మరి ఈ డిస్కౌంట్ల మేళా ఏమిటి? అంటే అదో పెద్ద మోళీ. వినియోగదారులను దుకా ణంలోకి రప్పించడమే లక్ష్యంగా డిస్కౌంటు బోర్డులు తగిలిస్తారు.లోపలకు వెళ్లాక డిస్కౌంటు ధరల వస్త్రాలు చూస్తే నీరసమొస్తుంది. వెం టనే పక్కనే ఉన్న వస్త్రాలను చూస్తారు. వాటికి ఒక్క రూపాయి డిస్కౌంటు ఇవ్వరు. డిస్కౌంటు కోసం వెళ్లిన వాళ్లు ఏ డిస్కౌంటూ లేని దుస్తు లను కొనక తప్పదు. ఇదే అదనుగా వీటి ధర లను విపరీతంగా బాదేస్తుంటారు.

# అమ్మ పేరిట ఓ మొక్క.. పచ్చదనం పెంపులో మహిళల భాగస్వామ్యం



జగిత్యాల,(సందేశం టైమ్స్) జూలై 07: పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపుపై కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొక్కలు నాటించే కార్యక్రమానిక శ్రీకారం చుట్టింది. అమ్మ పేరిట ఒక మొక్క నాటండి (ఏక్ పేడ్ మాకా నామ్ పే)నినాదంతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో మెప్మా అధ్వర్యంలో రెండు స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేశారు. వీటి కోసం రెండు స్థలాలను పరిశీలించారు. జూన్ 5 నుంచి ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నారు.

%చెరువు పరిసరాల్లో పచ్చదనం ఉట్టిపడేలా..

పచ్చదనం క్రమేణ కనుమరుగవుతుండటంతో పట్టణ ప్రాంతాల్లో ఎండతీవ్రత అధికమవుతుంది. ముఖ్యంగా వేసవిలో వీచే వడగాలులతో జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. సమస్యను గుర్తించిన కేంద్రం పట్టణాల్లో విరివిగా మొక్కలు నాటాలని సంకల్పించింది. అమృతమిత్రలో భాగంగా మున్సిపల్ పరిధిలోని చెరువుల వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం పట్టణ పరిధిలోని రెండు స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు, మోతె చెరువు కట్టలపై మొక్కలను నాటేందుకు నాలుగు గ్రూపులకు సంబంధించి 12 మంది సభ్యులను ఎంపిక చేశారు. వీరికి మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలు అప్పగిస్తారు. ఇందుకోసం వారికి కొంత మొత్తం కూడా అందజేయనున్నారు. ఎంత నగదు చెల్లిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. చెరువు కట్టల వద్ద భారీ వృక్షాలుగా ఎదిగే తబిబుయా, వేప, రాగి, కదంబ, మర్రి వంటి వివిధ రకాల మొక్కలు నాటి సంరక్షించనున్నారు. చెరువుల రక్షణతో పాటు మొక్కలను సంరక్షించి హరితవనాలుగా వాటిని తీర్చిదిద్దనున్నారు.

# ఆగని 'రేషన్' దందా..



(సందేశం టైమ్స్) జూలై 07:పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం అక్రమ దందా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆగడం లేదు. గతంలో దొడ్డు బియ్యం చాలామంది వినియోగించుకోకుండా అమ్ముకోవడం, మిల్లర్లు రీసైక్లింగ్ చేయడం వంటి అక్రమాలు జరిగేవి. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేపట్టింది. వర్షాలు, వరదలు, ప్రకృతి విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈసారి జూన్‌లో ఒకేసారి మూడు నెలల బియ్యం కోటాను అందించాలని ఆదేశించింది. దాని ప్రకారం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా పూర్తి చేశారు. జిల్లాలో 177851 కార్డుదారులకు 9859.786 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేశారు ఒక్కో లబ్ధిదారునికి ఆరు కిలోల చొప్పున మూడు నెలలకు 18 కిలోల బియ్యం ఇచ్చారు.

# హైదరాబాదీ వైద్యుడిని మెచ్చుకున్న ఆర్మీ చీఫ్.. ఎందుకంటే..!




(సందేశం టైమ్స్) జూలై 07::హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా ను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు.రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల ఝల్లు కురుస్తోంది.అసలేమైందంటే గత శనివారం ఓ గర్భిణి పాన్వెల్-ఘోరఖ్‌పూర్ రైలులో ప్రయాణిస్తుండగా ఆమెకు తీవ్రమైన పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆస్పత్రికి తరలించడం కోసం ఝాన్సీ రైల్వేస్టేషన్‌లో ఆమెను కిందకు దించారు. రైలు దిగగానే వీల్‌చైర్‌లో లిఫ్ట్ దగ్గరకు తీసుకెళ్లగా నొప్పి తీవ్రమై నిలవలేకపోతూ ఆమె కింద పడిపోయింది. అది చూసి అక్కడే హైదరాబాద్ వెళ్లేరైలు కోసం వేచిచూస్తున్న ఆర్మీ వైద్యుడు మేజర్ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా (31) స్పందించాడు.రైల్వే సిబ్బంది సాయంతో ఆమెకు ప్లాట్‌ఫామ్‌పైనే అత్యవసరంగా డెలివరీ చేసేందుకు సిద్ధమయ్యాడు. రైల్వే సిబ్బంది తమ దగ్గరున్న సామాగ్రితో చాటు ఏర్పాటు చేయగా.. వైద్యుడు కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేశాడు. డెలివరీ అనంతరం తల్లీబిడ్డ క్షేమం అని నిర్ధారించుకున్న తర్వాత హెయిర్ క్లిప్‌తో బొడ్డుతాడును లాక్ చేసి, పాకెట్ నైఫ్‌తో దాన్ని కత్తిరించాడు. సదరు గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# ఈనెల 18 నుంచి మహంకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



రామాయంపేట,(సందేశం టైమ్స్) జూలై 07:రామాయంపేటలోని మహంకాళి అమ్మవారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్నది. ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. జూన్ 18 నుంచి 21 వరకు మహంకాళి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుపనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సరాఫ్ పాండురంగా చారి తెలిపారు. ఈ నెల18న (శుక్రవారం) అఖండ దీరాధన, అభిషేకం, 19న ప్రాతఃకాల పూజ, శాంతి కళ్యాణం, 20న దేవస్థానంలో సదర్ బోనం ఊరేగింపు, 21న అమ్మవారి వార్షిక మహానివేదన, ఆరగింపు చేయుట, మంగళ హారతి, మంత్ర పుష్పం జరుగునున్నాయని వెల్లడించారు.పట్టణంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు హాజరవుతారని ఆలయ కమిటీ చైర్మన్, కార్యనిర్వాహన అధికారి రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది యాదగిరి, సత్యం, లక్ష్మి, నరేశ్‌లు తెలిపారు.

# కుమ్రం భీం ప్రాజెక్టుపై పట్టింపేది?



కుమ్రం భీం ఆసిఫాబాద్, (సందేశం టైమ్స్) జూలై 07: కుమ్రం భీం ప్రాజెక్టు పరిస్థితి ప్రశ్నార్థకరంగా మారింది. మూడేళ్లుగా ప్రాజెక్టు కట్టకు పగుళ్లు తేలుతుండడంతో కట్ట బలహీన పడుతున్నది. వర్షాలతో కట్ట కుంగిపోవడంతో సైడ్ వాల్ కూలిపోయింది. వర్షాల నుంచి కుంగిపోతున్న ఆనకట్టను కాపాడేందుకు అధికారులు పాలిథీన్ కవర్లను కప్పి కట్టను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ప్రాజెక్టును ప్రస్తుతం 4 నుంచి 5 టీఎంసీల వరకే నీటి నిల్వకు పరిమితం చేసేలా చర్యలు చేపట్టారు. ఒక వేళ భారీ వర్షాలు వస్తే కుమ్రం భీం ప్రాజెక్టు కట్ట మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రభుత్వం రూ.18 కోట్లు కేటాయించింది. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనే పెద్ద ప్రాజెక్టుగా పేరున్న కుమ్రం భీం ప్రాజెక్టు మనుగడకే ముప్పు కలుగుతున్నది. 45 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ప్రాజెక్టు ఎంతోకాలం నిలువదేమోనన్న సందేహాలు కలుగుతున్నాయి. ప్రాజెక్టు ఆనకట్ట బీటలు వారుతుండడంతో ప్రాజెక్టు బలహీనపడుతున్నది. ప్రాజెక్టుకు ఆనుకొని ఉన్న కొండలపై నుంచి, వాగుల్లోని పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది.

ప్రాజెక్టు కట్ట మూడేళ్లుగా బీటలు వారుతున్నది. భారీ వర్షాలు వస్తే కట్ట మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లోని ఎప్పటికప్పుడు గమనిస్తున్న అధికారులు ప్రాజెక్టులోకి వరద రూపంలో వచ్చిన నీటిని వచ్చినట్లే గేట్లను ఎత్తి వదిలేస్తున్నారు. ప్రాజెక్టులో 4 నుంచి 5 టీఎంసీల నీటి నిల్వ ఉండేలా చూస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం వరకు నీటిని నిల్వచేస్తే కట్ట కొట్టుకపోయే ప్రమాదం ఉండడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. వర్షాలకు ప్రాజెక్టు కట్ట కొట్టుకపోకుండా ఉండేందుకు వర్షపు నీరు నేరుగా కట్టపై పడకుండా పాలిథీన్ కవర్లను కప్పి ఉంచుతున్నారు.

# నకిలీ మందులు కేరాఫ్ కరీంనగర్

## రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా
## దేశంలోనే ఇక్కడే అత్యధిక వ్యాపారం
## డూప్లికేట్ మెడిసిన్‌తో రోగుల ప్రాణాలకు ముప్పు
## అయినా పట్టింపు కరువే
## కంపెనీలు ఫిర్యాదు చేస్తేగానీ పట్టని అధికారులు
## గతంలోనూ వెలుగులోకి పలు కేసులు
## తాజా కేసుతో జోరుగా చర్చ

కరీంనగర్, (సందేశం టైమ్స్) జూలై 07:/విద్యానగర్ : కరీంనగర్ మెడికల్ వ్యాపారుల సామ్రాజ్యంగా మారింది. ఇక్కడ దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద మొత్తంలో వ్యాపారం జరుగుతున్నది. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే నెలకు 450కోట్ల నుంచి 500 కోట్ల వ్యాపారం జరుగుతున్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న డూప్లికేట్ మందుల తయారీ సంస్థలు జిల్లాపై కన్నేశాయి. దీంతో మెడికల్ వ్యాపారంలో విచ్చలవిడిగా అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.ఎక్కడో బిహార్ నుంచి లెవిపిల్-500 ట్యాబ్లెట్ దేశంలోనే మొదటి సారి కరీంనగర్‌లో వెలుగులోకి రావడం చర్చకు దారితీసింది. అయితే అస్సోంలోని సన్ ఫార్మా లెవిపిల్-500 ఒరిజనల్ ట్యాబ్లెట్స్‌ను తయారు చేస్తున్నది. పక్షవాతం నివారణకు ఈ మందు ప్రభావవంతంగా పని చేస్తుంది. ఎక్కువ మంది వైద్యులు ఈ మందునే రోగులకు రాస్తుండడంతో డిమాండ్ ఏర్పడింది. దీనిని ఆసరా చేసుకున్న మరో కంపెనీ అచ్చం సన్ ఫార్మా లేబుల్‌తోనే లెవిపిల్-500 డూప్లికేట్ మందులు తయారు చేయడం, బిహార్ నుంచి కరీంనగర్ మార్కెట్‌లోకి రావడం ఆందోళనకు చేస్తున్నది.

# రీల్స్‌పై మోజుతో జైలు పాలు

నీలగిరి, (సందేశం టైమ్స్) జూలై 07: సోషల్ మీడియా మోజు ఎవరినైనా ఎంతవరకైనా తీసుకెళ్తుందని మరోమారు రుజువైంది. హైదరాబాద్‌లోని నాగోల్ ఏరియాలో తొమ్మిదో తరగతి చదువుతున్న మైనర్ బాలుడు సోషల్ మీడియాకు అలవాటు పడ్డాడు. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ రూ.రెండు లక్షల వరకు సంపాదించాడు. వచ్చిన డబ్బుతో జల్సాలు చేయడం, గంజాయి తాగడం అలవాటు చేసుకున్నాడు. రీల్స్‌పై మోజు ఉన్నందున దీన్నే వృత్తిగా ఎంచుకొని సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. వీడియోలు క్వాలిటీ లేకపోవడం, డబ్బులు రాకపోవడంతో క్వాలిటీ కోసం కెమెరాలు కొనుగోలు చేయాలని నిర్ణయించాడు. సంపాదించిన డబ్బంతా జల్సాలకు ఖర్చుకావడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆదే కాలనీలో ఉంటున్న వారితో జత కట్టాడు. వారిలోని ఓ మైనర్ బాలుడి దగ్గరి బంధువులు నారెట్ పల్లిలో ఉండటంతో ఆ చుట్టుపక్క ప్రాంతాల్లో చోరీలు చేసేందుకు




నిర్ణయించుకున్నాడు. పథకం ప్రకారం గంజాయి విక్రయించడంతో పాటు రాత్రి సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడేవారు. చోరీలకు పాల్పడే సమయంలో వీరు తమకు అడ్డు వచ్చే వారిని చంపేందుకు కూడా వెనకాడబోరని ఎస్పీ తెలిపారు. వీరు ఉపయోగించిన కత్తి, బల్లెంలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ డ్రైవర్

మధిర,(సందేశం టైమ్స్) జూలై 07:మధిర ఆర్టీసీ డిపో బస్ డ్రైవర్ మధిర ఏ. వెంకటేశ్వర్లు తన నిజాయితీని చాటుకున్నారు. మధిర డిపోకు చెందిన బస్సు టీఎస్04జెడ్0309 సూపర్ లగ్జరీ హైదరాబాదులోని బీహెచ్ఈఎల్ నుంచి మధిరకు వస్తున్నది. ఈ క్రమంలో బోనకల్లు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీహెచ్ హనుమంతరావు హైదరాబాద్‌లోని జేఎన్టీయూ వద్ద బస్సు ఎక్కారు. బోనకల్లు ఎక్స్ రోడ్డు వరకు వెళ్తున్న ఆయన విలువైన వస్తువులు, డబ్బుతో కూడిన బ్యాగుతో ప్రయాణిస్తున్నారు. తన గమ్యస్థానం రావడంతో ఆ బ్యాగును కూర్చున్న సీట్లో మర్చిపోయి బస్సు దిగిపోయారు.

అయితే బస్సు మధిర డిపోకి వెళ్లిన తర్వాత ఆ బస్సులో బ్యాగ్ ఉండటాన్ని గమనించిన డ్రైవర్.. దానిని పరిశీలించారు. దీంతో అందులో రూ.2000 నగదు, బంగారపు నక్లెస్, బంగారపు చైన్, బంగారపు చెవి దిద్దులు, మొబైల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. కాగా, తన బ్యాగ్‌ని మర్చిపోయినట్లు గ్రహించిన బాధితుడు.. మధిర ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. బ్యాగులో సుమారు రూ.10 లక్షల విలువ చేసే వస్తువులు ఉన్నాయని చెప్పారు. దీంతో దానిని ట్రాఫిక్ ఇన్‌చార్జ్ బీ. వెంకటేశ్వర్లు, మధిర బస్టాండ్ కంట్రోలర్ ఎస్‌కే. కాలేషా, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో ప్రయాణికుడికి అప్పగించారు. పోయిన బ్యాగ్‌ని తిరిగి అందజేసిన డ్రైవర్ వెంకటేశ్వర్లు, డిపో అధికారులకు హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడావార్తలు



## నా ఫేవరెట్ జర్నలిస్ట్ ఎక్కడ..

## గిల్ కామెంట్‌కు నవ్వాగదు!




టీమిండియా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్‌కు పెట్టని కోటగా ఉన్న ఎడ్జ్‌బాస్టన్‌లో విజయం సాధించింది భారత్. స్టోక్స్ సేన అహంకారాన్ని అణచింది. రెండో టెస్ట్‌లో ఏకంగా 336 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తద్వారా ఐదు టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. విదేశాల్లో భారత్ అందుకున్న అతిపెద్ద విజయంగా ఇది నిలిచింది. సేనా దేశాల్లో 30 టెస్టులు నెగ్గిన తొలి ఆసియా జట్టుగా మరో రికార్డు సాధించింది. ఎడ్జ్‌బాస్టన్‌లో గెలిచిన మొదటి ఆసియా టీమ్‌గా మరో ఘనత అందుకుంది. ఇలా ఎన్నో అరుదైన రికార్డులు అందుకొని అభిమానుల్ని సంతోషంలో ముంచెత్తింది. ఈ తరుణంలో మీడియా ముందుకు వచ్చిన కెప్టెన్ గిల్.. విమర్శకులకు ఇచ్చిపడేశాడు. ఫేవరెట్ జర్నలిస్ట్ ఎక్కడ అంటూ గట్టి సెటైర్ వేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ ముగిశాక నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గిల్.. నా ఫేవరెట్ జర్నలిస్ట్ ఎక్కడ అంటూ జోక్ చేశాడు. 'నా ఫేవరెట్ జర్నలిస్ట్ కనిపించడం లేదు. అతడు ఎక్కడ? అతడ్ని చూడాలని అనుకున్నా. కానీ కనిపించడం లేదు. ఈ మ్యాచ్ మొదలవడానికి ముందు కూడా చెప్పా. నేను రికార్డులను అంతగా పట్టించుకోను. ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన బెస్ట్ ఇండియా టీమ్ ఇదే అని నేను నమ్మా. మా శాయశక్తులా ప్రయత్నిస్తే ఏదైనా చేయగలమని భావించా. సిరీస్ గెలించేందుకు ఏమేం చేయాలో అన్నీ చేస్తాం. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటూ, పోరాడుతూ ఉంటే ఈ సిరీస్‌ను ఎప్పటికీ గుర్తుండిపోయేలా మలచుకోగలం అనేది మా ప్లాన్' అని గిల్ చెప్పుకొచ్చాడు.

## మహ్మద్ సిరాజ్ స్టన్నింగ్ క్యాచ్ చూశారా..

## ఒంటి చేత్తో డైవ్ చేస్తూ ఎలా పట్టాడంటే..




ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో హైదరాబాదీ బాలర్ మహ్మద్ సిరాజ్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్ మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు రెండో ఇన్నింగ్స్‌లో కీలక సమయంలో అద్భుతమైన క్యాచ్ తీసుకుని మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. అప్పటికే 29 బంతులు ఆడిన ఇంగ్లండ్ బ్యాటర్ జాష్ టంగ్ భారత బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తున్నాడు. స్పిన్, పేస్ అటాక్‌ను సమర్థంగా ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో జడేజా బౌలింగ్‌లో ఆన్ సైడ్ ఫ్లిక్ షాట్‌కు ప్రయత్నించాడు. చాలా తక్కువ హైట్‌లో వేగంగా వచ్చిన ఆ బంతిని కుడి వైపునకు డైవ్ చేస్తూ సిరాజ్ అద్భుతంగా అందుకున్నాడు. దీంతో టీమిండియా ఆటగాళు ఆనందంతో పాటు ఆశ్చర్యానికి కూడా గురయ్యారు.

## మధురాతి మధురం




ఇంగ్లండ్ గడ్డపై భారత జట్టు టెస్టు మ్యాచ్ గెలిచి దాదాపు నాలుగు సంవత్సరాలైంది. కరోనా మహమ్మారి సమయంలో ఆ దేశంలో పర్యటించిన టీమిండియా..ఆ సిరీస్ నాలుగో టెస్టులో 157 పరుగుల తేడాతో నెగ్గింది. ఇక ఈసారి గెలుపు జట్టుకు ఎంతో..ఎంతో ప్రత్యేకం. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, అశ్విన్ వంటి దిగ్గజ ఆటగాళ్ల లేకుండా ఇంగ్లండ్‌లో టీమిండియా పర్యటిస్తోంది. పైగా..కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జట్టులోనూ అంతా కుర్రాళ్లు. జట్టు పరివర్తన దిశగా సాగుతోంది. మరోవైపు స్టోక్స్, రూట్స్, వోక్స్‌లాంటి క్రికెటర్లతో ఇంగ్లిషు జట్టు పటిష్టంగా ఉంది. అలాంటి జట్టును వారి గడ్డపై ఓడించడం అంటే మామాలు విషయం కాదు. పైగా తొలి టెస్టు ఓటమి నుంచి త్వరగా కోలుకొని రెండో మ్యాచ్‌లో ప్రత్యర్థిని మట్టి కరిపించడం యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టుకు మరెంతో విశేషం. ముఖ్యంగా సారథి గిల్ జట్టును నడిపించిన తీరు అద్భుతం. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో శతకంతో విజయంలో కీలక భూమిక పోషించాడు. అంతేకాదు..కెప్టెన్సీ భారం కాదని రెండు ఇన్నింగ్స్‌ల్లో తన ఆటతీరుతో నిరూపించాడు. యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, పంత్ తమవంతు పాత్ర సమర్థంగా నిర్వర్తిస్తే, బుమ్రా లేని లోటును మరిపిస్తూ సిరాజ్, ఆకాశ్‌దీప ప్రత్యర్థిని గడగడలాడించారు.

## అప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా..!

## ఆ నోళ్లు ఎందుకు మూతబడ్డాయి?




ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, కొత్త కెప్టెన్ గౌతం గంభీర్‌పై పెద్ద పెట్టున విమర్శలు వచ్చాయి. సుదీర్ఘ ఫార్మాట్‌కు గంభీర్ కోచ్‌గా పనికిరాడని.. అతడి కోచింగ్‌లో టెస్టుల్లో అపజయాలే తప్ప సాధించిందేమీ లేదనే కామెంట్స్ వినిపించాయి. యువ సారథి శుబ్‌మన్ గిల్ టీమ్‌ను సమర్థంగా నడిపించలేడని.. అతడి స్థానంలో మరో సీనియర్ ఆటగాడికి కెప్టెన్సీ ఇవ్వాలనే డిమాండ్స్ వచ్చాయి. అయితే వీటన్నింటికీ ఒకే ఒక్క మ్యాచ్‌తో సాలిడ్ ఆన్సర్స్ దొరికాయి. ఒక్క విజయంతో విమర్శించిన నోళ్లు అన్నీ మూసుకుపోయాయి. రెండో టెస్ట్‌లో కెప్టెన్ గిల్ చెలరేగి ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగుల ధనాధన్ నాక్స్‌తో అదరగొట్టాడు. ఓవర్సీస్‌లో పరుగులు చేయలేడనే అపవాదుకు రెండు టెస్టులతో స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చాడు గిల్. అలాగే కెప్టెన్సీ ఒత్తిడిని బ్యాటింగ్‌లో చూపించనని పెర్ఫార్మెన్స్ ద్వారా క్లియర్ స్టేట్‌మెంట్ ఇచ్చేశాడు. బౌలర్లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ, వారికి నచ్చినట్లు ఫీల్డింగ్ సెట్ చేస్తూ కెప్టెన్‌గానూ తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. గంభీర్ కూడా కోచింగ్‌లో తాను తక్కువ కాదని.. ఇతర ఫార్మాట్లలాగే టెస్టుల్లోనూ తాను సక్సెస్ అవుతానని చెప్పకనే చెప్పేశాడు. కెప్టెన్ గిల్‌తో కలసి అతడు పన్నిన వ్యూహాలు అన్నీ విజయవంతం అయ్యాయి. ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక దగ్గర నుంచి బౌలింగ్ చేంజెస్, ఫీల్డింగ్ పొజిషన్స్, బ్యాటింగ్ ఆర్డర్.. ఇలా ప్రతి దాంట్లో గిల్‌తో కలసి అతడు చేసిన ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ అన్నీ అదిరిపోయాయి. దీంతో ఇన్నాళ్లూ వీళ్లను తిట్టిన విమర్శకులు ఇప్పుడు ఎటు పోయారని నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. ఓడినప్పుడు తిట్టారని.. ఇప్పుడు గెలిచారు కాబట్టి ప్రశంసించాల్సిందేనని కామెంట్స్ చేస్తున్నారు.

## గిల్ సేనను చూసి జడుసుకున్న కమిన్స్..

## అస్సలు ఆడనంటూ..!




ప్రతి సెషన్ రసవత్తరంగా సాగుతూ వచ్చిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ ఎట్టకేలకు ముగిసింది. దాదాపుగా అన్ని సెషన్లలో ఆధిపత్యం కనబర్చుతూ వచ్చిన టీమిండియా ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో విజయకేతనం ఎగురవేసింది. ఇంగ్లండ్‌ను అన్ని విభాగాల్లో చిత్తు చేసింది భారత్. ఈ గెలుపుతో 5 టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది గిల్ సేన. ఈ విక్టరీతో టీమిండియా అభిమానులు సంతోషంలో మునిగిపోయారు. బ్యాటింగ్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ మెరుపులు.. బౌలింగ్‌లో ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్ అదరగొట్టిన తీరును ఎంజాయ్ చేస్తున్నారు. అయితే భారత ఆటతీరును చూసి ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడుతున్నాడు. వామ్మో.. వీళ్లతో మ్యాచ్ వద్దని అంటున్నాడు. భారత్-ఇంగ్లండ్ సిరీస్ మ్యాచుల్ని తాను చూడటం లేదన్నాడు కమిన్స్. అయితే అక్కడి పిచ్‌లు, నమోదవుతున్న స్కోర్లు తనను భయపెడుతున్నాయని తెలిపాడు. భారత బ్యాటర్లు రెచ్చిపోయి ఆడుతున్నారని.. ఇలాంటి వికెట్లపై బౌలింగ్ చేయాలని ఏ బౌలర్ కూడా అనుకోడన్నాడు కమిన్స్. 'ఈ తరహా పిచ్‌లపై బౌలింగ్ చేయాలని ఎవరూ కోరుకోరు. వికెట్ మరీ ఇంత ఫ్లాట్‌గా ఉండటం నాకు నచ్చలేదు. అయితే ఈ సిరీస్ పోటాపోటీగా సాగుతుందని మాత్రం చెప్పగలను' అని కమిన్స్ చెప్పుకొచ్చాడు. ఒకవైపు భారీ స్కోర్లు బాదుతున్న భారత్‌ను పొగుడుతూనే మరోవైపు చిరకాల ప్రత్యర్థి ఇంగ్లండ్‌ను పిచ్‌ల విషయంలో లక్ష్యంగా చేసుకున్నాడు కంగారూ కెప్టెన్. ఈ ఏడాది ఆఖర్లో యాషెస్ సిరీస్ జరగనున్న నేపథ్యంలో ఇంగ్లీష్ వికెట్లపై కమిన్స్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

## ఇంత బాధ ఎలా తట్టుకున్నాడు..

## ఆకాశ్‌దీప్ కష్టం ఎవరికీ రాకూడదు!




ఆకాశ్‌దీప్.. ఇప్పుడు భారత క్రికెట్‌లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు ఇది. సింగిల్ పెర్ఫార్మెన్స్‌తో భారీ క్రేజ్ దక్కించుకున్నాడీ రైటార్మ్ పేసర్. ఎడ్జ్‌బాస్టన్‌లో ఓటమి ఎరుగని ఇంగ్లండ్ అహంకారాన్ని అణచడంలో కీలకపాత్ర పోషించాడు ఆకాశ్‌దీప్. ఇక్కడ జరిగిన రెండో టెస్ట్‌లో ఏకంగా 10 వికెట్లతో దుమ్మురేపాడు. జో రూట్, హ్యారీ బ్రూక్, ఓలీ పోప్, బెన్ డకెట్ లాంటి స్టార్ బ్యాటర్లను భయపెట్టి ఔట్ చేశాడు. బుమ్రా లేని లోటును భర్తీ చేస్తూ టీమిండియాకు కొత్త హీరోగా అవతరించాడు. దీంతో ఆకాశ్‌దీప్ ఆటతీరు గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. అదే సమయంలో అతడు జీవితంలో పడిన కష్టాలు, బాధలు తలచుకొని ఎమోషనల్ అవుతున్నారు. టీమిండియాలోకి వచ్చేందుకు పెద్ద యుద్ధమే చేశాడు ఆకాశ్‌దీప్. క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకునేందుకు అంతగా ఆసక్తి చూపని బిహార్ నుంచి వచ్చాడీ పేసర్. 6 నెలల వ్యవధిలోనే అటు తండ్రి, ఇటు సోదరుడ్ని కోల్పోయాడు. ఇలా ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా క్రికెట్‌ను మాత్రం వదల్లేదు. జెంటిల్మన్ గేమ్‌ను కెరీర్‌లా కాకుండా జీవితంలా భావించి ఎదిగాడు ఆకాశ్‌దీప్. స్వతహాగా బ్యాటర్ అయిన ఆకాశ్‌దీప్.. అవకాశాల కోసం పేసర్‌గా మారాడు. ఇలా ఎన్నో కష్టాలు, బాధలకు ఓర్చి ఈ స్థాయికి చేరుకున్నాడు.

## సాక్షి ధండా పసిడి పంచ్




అస్తానా (కజకిస్థాన్): రెండుసార్లు యూత్ వరల్డ్ చాంపియన్ సాక్షీ ధండా ప్రపంచ బాక్సింగ్ కప్‌లో పసిడి పంచ్ విసిరింది. ఆదివారం జరిగిన మహిళల 54 కిలోల విభాగం ఫైనల్లో అమెరికా బాక్సర్ యాస్లిన్ పెరెజ్‌ను ఓడించి సాక్షి స్వర్ణ పతకం సాధించింది. మీనాక్షి (48 కి), పూజా రాణి (80 కి), జుగ్ను (85 కి) రజత పతకాలు అందుకున్నారు.

# బిజినెస్



## పీఎస్‌బీల్లో కొలువుల జాతర

### ఈ సంవత్సరం 50,000 పోస్టుల భర్తీ

### ఒక్క ఎస్‌బీఐలోనే 20 వేల నియామకాలు




న్యూఢిల్లీ: దేశంలోని 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు రూటు మార్చాయి. పెద్ద ఎత్తున నియామకాలకు సిద్ధమవుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం దాదాపు 50,000 నిమామకాలు చేపట్టనున్నాయి. ఇందులో 21,000 ఉద్యోగాలు ఆఫీసర్ పోస్టులు. మిగతా 29,000 క్లరికల్ పోస్టు లు. ఇవే బ్యాంకులు గతంలో ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉందనే పేరుతో 2001లో స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) పథకం ద్వారా లక్ష మంది పైగా ఉద్యోగులను ఇంటికి పంపించాయి. అప్పట్లో 26 పీఎసబీలుంటే విలీనాలతో ఇవుడు వాటి సంఖ్య 12కు తగ్గిపోయింది. అయినా పీఎసబీలు మళ్లీ పెద్ద ఎత్తున నియామకాలకు దిగడం విశేషం. పెరుగుతున్న వ్యాపారం, శాఖల విస్తరణ, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఈ నియామకాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.దాదాపు 20,000 వరకు ఉంది. ఇందులో 505 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీఓ) పోస్టులుబీ 13,455 జూనియర్ అసోసియేట్స్ పోస్టుల ఎంపిక ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేసింది. ఈ ఏడాది మార్చి నాటికి ఎస్‌బీఐ ఉద్యోగుల సంఖ్య 2,36,226కు చేరింది. ఇందులో అధికారుల సంఖ్య 1,15,066 వరకు ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఒక్కో కొత్త ఉద్యోగి నియామకం కోసం ఎస్‌బీఐ రూ.40,440.59 చొప్పున ఖర్చు చేసింది. ఎస్‌బీఐతో పాటు పీఎన్‌బీ 5,500 మందిని, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 4,000 మందిని తాజాగా ఉద్యోగాల్లోకి తీసుకోనున్నాయి.

## దిగొచ్చిన బంగారం ధరలు..

### ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం వెండి ధరలు ప్రస్తుతం దిగి వస్తున్నాయి. గత వారం లక్ష రూపాయలను దాటేసిన బంగారం ప్రస్తుతం 98 వేలకు దిగి వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జులై 7న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 98, 830కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 90, 600కి చేరింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 98, 970కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 90, 740కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 98, 820కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 90, 590కి చేరింది. వెండి ధరలు కేజీకి రూ100 మేర తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 98, 820, రూ. 90, 590
విజయవాడలో రూ. 98, 820, రూ. 90, 590
ఢిల్లీలో రూ. 98, 870, రూ. 90, 740
ముంబైలో రూ. 98, 820, రూ. 90, 590
వడోదరలో రూ. 98, 870, రూ. 90, 640
కోల్‌కతాలో రూ. 98, 820, రూ. 90, 590
చెన్నైలో రూ. 98, 820, రూ. 90, 590
బెంగళూరులో రూ. 98, 820, రూ. 90, 590
కేరళలో రూ. 98, 820, రూ. 90, 590
పుణెలో రూ. 98, 820, రూ. 90, 590

## స్వల్ప నష్టాల్లో దేశీయ సూచీలు..

### ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే..

బ్రిక్స్ అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలన్నింటి పైనా పది శాతం సుంకం విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో రూపాయి విలువ కాస్త క్షీణించింది. ఆ ప్రభావంతో దేశీయ సూచీలు ఈ వారాన్ని స్వల్ప నష్టాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లోనే కదలాడుతున్నాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (83, 432)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 262 వద్ద కనిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 84 పాయింట్ల నష్టంతో 83, 348 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 25 పాయింట్ల నష్టంతో 25, 435 వద్ద కొనసాగుతోంది.సెన్సెక్స్‌లో గోద్రేజ్ కన్స్యూమర్, డాబర్ ఇండియా, ఐఐఎఫ్ఎల్, పెట్రొనాట్ ఎల్ఎన్‌జీ, ట్రెంట్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇండస్ టవర్స్, జుబిలెంట్ ఫుడ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్, ఎటర్నల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 3 పాయింట్ల స్వల్ప లాభంలో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 123 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది.




## పెట్రోకెమికల్స్ రంగంలోకి అదానీ




న్యూఢిల్లీ: గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరిస్తోంది. కొత్తగా పెట్రో రసాయనాల (పెట్రో కెమికల్స్) రంగంలోకి ప్రవేశిస్తోంది. ఇందులో భాగంగా గుజరాత్‌లోని ముంద్రా వద్ద ఏటా 10 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పోలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ ప్లాంటు నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని అదానీ గ్రూప్ భావిస్తున్నట్టు సమాచారం. దీంతో ఇప్పటికే ఈ రంగంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీసకు గట్టి పోటీ ఏర్పడుతుందని భావిస్తున్నారు. సింథటిక్ పాలిమర్ అయిన పీవీసీని అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తారు. ప్రస్తుతం మన దేశంలో దీనికి ఏటా 40 లక్షల టన్నుల వరకు డిమాండ్ ఉంది. ఇందులో 15.9 లక్షల టన్నులు మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అవుతోంది. అందులో రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటా 7.5 లక్షల టన్నులు. దేశంలో పీవీసీ డిమాండ్ ఏటా 8-10 శాతం చొప్పున పెరుగుతోంది. ఈ అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకే అదానీ గ్రూప్ పీవీసీ ఉత్పత్తిలోకి ప్రవేశిస్తోందని భావిస్తున్నారు.

## మానసిక అవధి 26000



నిఫ్టీ గత వారం 25,650 వద్ద రియాక్షన్‌తో ప్రారంభమై వారం అంతా మైనర్ బలహీనత కొనసాగించింది. శుక్రవారం మైనర్ రికవరీతో 25,460 వద్ద ముగిసింది. అయినా వారం మొత్తం మీద 300 పాయింట్ల మేరకు పరిమిత పరిధిలోనే కదలాడి చివరికి 176 పాయింట్లు నష్టపోయింది. ముందు వారం 25,000 వద్ద బ్రేకౌట్ సాధించిన అనంతరం ఏర్పడిన పుల్‌బ్యాక్ రియాక్షన్ ఇది. ఈ రియాక్షన్‌లో కూడా ప్రధాన మద్దతు స్థాయిల కన్నా పైనే ఉండడం తక్షణ ముప్పు లేదనేందుకు సంకేతం. టెక్నికల్‌గా మార్కెట్ పాజిటివ్ ధోరణిలోనే ఉంది. తదుపరి నిరోధం 26,000 వద్ద నిలదొక్కుకోవడం తప్పనిసరి.బుల్లిష్ స్థాయిలు: మరింత అప్‌ట్రెండ్ సాధించినట్టయితే ప్రధాన నిరోధం 25,600 కన్నా పైన నిలదొక్కుకోవడం తప్పనిసరి. తదుపరి మానసిక అవధి 26,000. ఇక్కడ కన్సాలిడేషన్ ఉండవచ్చు. ఆ పైన నిలదొక్కుకున్నప్పుడే మరింత పాజిటివ్‌గా పురోగమిస్తుంది.బేరిష్ స్థాయిలు: రియాక్షన్ సాధించి మైనర్ మద్దతు స్థాయి 25,400 కన్నా దిగజారితే మైనర్ బలహీనతలో పడుతుంది. స్వల్పకాలిక మద్దతు స్థాయి 25,000. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక బలహీనత తప్పదు.బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ గత వారం 57,600 వద్ద రియాక్షన్ సాధించి వారంలో 412 పాయింట్ల నష్టంతో 57,000 వద్ద నిలకడగా ముగిసింది. అప్‌ట్రెండ్‌ను కొనసాగించాలంటే ప్రధాన నిరోధం 57,600 కన్నా పైన నిలదొక్కుకోవాలి. తదుపరి ప్రధాన నిరోధం 58,000. బలహీనతలో ప్రవేశించినా 57,000 వద్ద నిలదొక్కుకుని తీరాలి. ఈ స్థాయిలో విఫలమైతే స్వల్పకాలిక బలహీనతలో పడుతుంది.పాటర్న్: మరింత అప్‌ట్రెండ్ కోసం 25,600 వద్ద "అడ్డంగా ఏర్పడిన రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్" కన్నా పైన నిలదొక్కుకోవాలి. అలాగే మార్కెట్ 25 డిఎంఏ కన్నా పైనే ఉండడం ట్రెండ్‌లో సానుకూలత సంకేతం. గత వారం మార్కెట్ ఓవర్‌బాట్ స్థితిని సద్దుబాటు చేసుకున్నట్టు కనిపిస్తోంది.

## ఈడీ జప్తు చేసిన ఆస్తుల విడుదల కుదరదు



న్యూఢిల్లీ: జాతీయ కంపెనీల చట్టం అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) బ్యాంకులు, ఆర్థిక సంస్థల సొమ్ముతో మజా చేసే ఘరానా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు చెంప పెట్టులాంటి తీర్పు ఇచ్చింది. దివాలా చట్టాన్ని (ఐబీసీ) అడ్డుపెట్టుకుని అక్రమ నగదు లావాదేవీల చట్టం (పీఎంఎల్ఏ) నుంచి తప్పించుకోవడం కుదరదని స్పష్టం చేసింది. పీఎంఎల్ఏ చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) స్వాధీనం చేసుకున్న ఆస్తులను విడుదల చేయడం కుదరదని తేల్చి చెప్పింది. అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఐబీపీ పరిష్కార ప్రక్రియలోకే రావని ప్రకటించింది.ఇదీ కేసు: తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయిన దునార్ ఫుడ్స్ కంపెనీ నుంచి తమకు రావలసిన రూ.758.73 కోట్లు రాబట్టుకునేందుకు ఎస్‌బీఐ నాయకత్వంలోని బ్యాంకుల కన్సార్షియం ఎన్‌సీఎల్‌టీ, ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది. ఈ లోపు పీఎల్ఏ చట్టం కింద దునార్ ఫుడ్స్ ఆస్తులను ఈడీ జప్తు చేసింది. దాంతో ఈ ఆస్తులను విడిపించాలని ఎన్‌సీఎల్‌టీ, ముంబై బెంచ్‌ను ఆ కంపెనీ కోరింది. కేసును విచారించిన ఎన్‌సీఎల్‌టీ ముంబై బెంచ్ ఈడీ చర్యను సమర్థిస్తూ దునార్ ఫుడ్స్ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. దీంతో దునార్ ఫుడ్స్ కంపెనీ దీనిపై ఎన్‌సీఎల్ఏటీకి అప్పీల్ చేసింది. కంపెనీకి ఎన్‌సీఎల్ఏటీలోనూ చుక్కెదురైంది. ఈ తీర్పు ఐబీసీని అడ్డుపెట్టుకుని బ్యాంకుల అప్పులతో మజా చేసే మాయగాళ్లకు చెంప పెట్టని భావిస్తున్నారు.

## స్మార్టెన్ పవర్ సిస్టమ్ ఇష్యూ నేడే




న్యూఢిల్లీ: సోమవారం ప్రారంభం కానున్న స్మార్టెన్ పవర్ సిస్టమ్ పబ్లిక్ ఇష్యూలో షేరు ధరను రూ.100గా ప్రకటించింది. బుధవారం ముగియనున్న ఈ ఇష్యూ ద్వారా రూ.50 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. రూ.40.01 కోట్ల విలువ గల తాజా షేర్లు జారీ చేయడంతో పాటు 10 లక్షల ఈక్విటీ షేర్ల ఓఎఫఎస్ విధానంలో జారీ చేయనున్నట్టు కంపెనీ ప్రకటించింది.%రెండు కంపెనీల దరఖాస్తు: సోలార్ ఫొటో వోల్టాయిక్ మాడ్యూళ్లు తయారుచేసే ఎమ్వీ ఫొటోవోల్టాయిక్ పవర్ లిమిటెడ్, స్మార్ట్ ఎనర్జీ మీటర్ తయారీ కంపెనీ అలైడ్ ఇంజనీరింగ్ వర్క్స్ ఐపీఓల జారీకి అనుమతి కోరు తూ సెబీకి దరఖాస్తు చేశాయి. ఎమ్వీ ఫొటోవోల్టాయిక్ పవ ర్ రూ.3,000 కోట్లు, అలైడ్ ఇంజనీరింగ్ వర్క్స్ రూ.400 కోట్లు సమీకరించనున్నట్టు ప్రకటించాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006